


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం 19 జూన్ 2024 పేజీలు 8

# బాలరక్ష భవనం - వృద్ధుల ఆశ్రమం భవనాలు త్వరగా పూర్తీ చేయాలి

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు







సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ;.మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని బాలసదనం శిశు గృహ – సఖి కేంద్రాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సందర్శించారు. ఎస్ పి కార్యాలయం ఎదురుగా వున్న బాలసదనం సందర్శించి, అక్కడ కొత్తగా నిర్మాణం జరగుతున్న బాలసదనం పనులను పరిశీలించారు . జరుగుతున్నా నిర్మాణ పనులను గురించి జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి ని , డి సి పి ఓ రత్నం, ఏ ఈ లను అడిగి తెలుసుకున్నారు. తదుపరి అక్కడ వున్న విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడ అందుతున్న సేవల గురుంచి అడిగి తెలుసుకున్నారు విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అక్కడినుండి మహిళా ప్రాంగణం లోని శిశు గృహాన్నిసందర్శించి, అక్కడ వున్న చిన్నారులు ఎక్కడి నుండి వచ్చారు, వారి సంబంధీకులు ఎవరైనా వున్నారా లేదా అని , పిల్లలు దత్తతకు తొందరగా వెళ్ళేలా చూడాలని, 03-05 సం// రాల పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపాలని, వారికి మంచి పౌష్టికాహారం ఇవ్వాలని ,అక్కడ అందుతున్న సేవలు బాగున్నాయి అని కొనియాడారు. అనంతరం సఖి కేంద్రాన్ని సందర్శించి అక్కడకు వచ్చే మహిళలకు ఆడపిల్లలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు తెలుసుకున్నారు.181 కు వచ్చే కాల్స్ కు వెంటనే స్పందించి వారికి అన్ని విధాల సేవలు అందించాలి అని తెలిపారు. మహిళా ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న బాలరక్ష భవనం మరియు వృద్ధుల ఆశ్రమం భవనాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి గారికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి . లలిత కుమారి , డి సి పి ఓ రత్నం, డా,చక్రపాణి , పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఏ ఈ ,డి సి పి యు ,సఖి ఎస్ ఎస్ ఏ సిబ్బంది పాల్గొన్నారు

## కాలువలు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్న ఇరిగేషన్ అధికారులను సస్పెండ్ చేయాలి

- సింగూరు కుడి కాలువ పనులు ప్రారంభం చేయాలి
- మండల ప్రజలకు త్రాగు సాగుకు నీళ్ల ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సింగూరు కుడి కాలువ పనులు వెంటనే పూర్తి చేసి సదాశివపేట మండల ప్రజలకు త్రాగు సాగుకు నీళ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. నేడు మండల కేంద్రంలో జరిగిన సిపిఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగూరు సదాశివపేట మండలంకు పక్కన ఉన్న త్రాగు సాగుకు నోచుకోలేదని విమర్శించారు. సింగూరు ప్రాజెక్టు కుడి కాలువకు నిధులు వస్తున్న ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు పూర్తి కావటం లేదు, నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో నీళ్ల లేక రైతులు పత్తి పంట వేసి పెద్ద ఎత్తున నష్ట పోతున్నారని అన్నారు. తక్షణమే కాలువలు పూర్తి చేసి నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ప్రవీణ్ నాయకులు భూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫాజోలం డ్రక్స్ స్వాధీనం చేసిన యాంటీ నార్కోటిక్స్ పోలీసులు

నిషేధిత ఆల్ఫాజోలం తయారీ కేంద్రంపై తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ సంగారెడ్డి పోలీసులు సంయుక్తంగా దాడులు
కోటి రూపాయల విలువగల **2.6** కిలోల ఆల్ఫాజూలం **30** కేజీల ఆల్ఫాజోలం ముడి పదార్థాలు సీజ్
వివరాలు వెల్లడించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఉన్న కోళ్ల ఫారం సర్వే నెంబర్ 174/28 లీజుకు తీసుకొని అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిండితులు గోసుకొండ అంజిరెడ్డి ,ప్రభాకర్ గౌడ్ సాయి కుమార్ గౌడ్, క్యాసారం రాకేష్ అనే నలుగురు వ్యక్తులు కలిసి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలన్న దురాశతో గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 174/28లో నిషేధిత అల్ఫాజోలం తయారీ కేంద్రం ఏర్పాటు చేసుకొనిసుమారు కోటి రూపాయల విలువ గల ఆల్ఫాజోలం 30 కేజీల ముడి పదార్థాలను తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో మరియు సంగారెడ్డి జిల్లా పోలీసు సంయుక్తంగా దాడులు చేసి స్వాధీనం చేసుకున్నట్లు చెన్నూరి రూపేష్ కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. 40 లక్షల విలువ చేసే 2.6 కేజీల ఆల్ఫాజోలం ముప్పై కేజీల ముడిపర్థలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఆల్ఫాజూలం కల్లు కలుపుతారని ఇది చాలా స్లో పాయిజన్ గా పనిచేస్తుందని విరు తయారు చేసిన ఆల్ఫాజోలం కల్లు దుకాణంలో అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారని తెలిపారు. ఈ డ్రగ్స్ కు బానిసలై విద్యార్థులు అమాయక ప్రజలు మత్తులో తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని వారిని నమ్మిన కుటుంబాలను రోడ్డున పడుతున్నాయని ప్రజలకు విద్యార్థులకు తెలంగాణ ఆంటీ నార్కోటిక్ బ్యూరో పోలీసుల తరఫున ఇలాంటి అసంఘిక కార్యకలాపాలు జరుపుకున్న వారిపై సమాచారం ఇవ్వాలని ఎస్పి తెలిపారు కేసులో అంజిరెడ్డి సాయికుమార్ గౌడ్ ను అరెస్ట్ చేశామని.ప్రభాకర్ గౌడ్ పరారిలో లో ఉండగా క్యాసరం రాజేష్ ఇప్పటికే అరెస్టయి జైల్లో ఉన్నాడని ఎస్పీ పేర్కొన్నారు తెలంగాణ ఆంటీ నార్కెట్ బ్యూరో డీఎస్పీ శ్రీధర్, ఇన్స్పెక్టర్ సంతోష్, పటాన్చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, జిన్నారం సీఐ సుధీర్ కుమార్, ఎస్సైలు మహేశ్వర్ రెడ్డి, విజయ్ రావ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన గౌడ సంఘం ఎన్నిక

## – కొత్తపల్లి గౌడ సంఘం గ్రామ అధ్యక్షులుగా మహేష్ గౌడ్



రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తపల్లి గౌడ సంఘం గ్రామ అధ్యక్షులుగా చుంచనకోట మహేష్ గౌడ్. ఉపాధ్యక్షులుగా సూచన కోట కృష్ణ గౌడ్. డైరెక్టర్లుగా బాగా గౌడ్, నరేష్ గౌడ్, నర్సింలు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి నూతన గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు సుంచనకోట మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా గౌడ కులస్తుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మహేష్ గౌడ్ ని గ్రామ గౌడ కులస్తులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు మంతూరి యాదగిరి గౌడ్, చుంచనకోట నాగుల్ గౌడ్, సుంచనకోట ఆంజనేయులు గౌడ్, నరసింహులు గౌడ్, రాజా గౌడ్, మల్లేశం గౌడ్, రాములు గౌడ్, యాదగిరి గౌడ్, స్వామి గౌడ్, ముత్యాలు గౌడ్, ఆంజనేయులు గౌడ్, నాగుల్ గౌడ్, సాయి గౌడ్, కృష్ణ గౌడ్, భాస్కర్ గౌడ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రామోజీరావు సేవలు మరువలేనివి

## గుమ్మడిదల లో రామోజీరావు సంతాప సభ



గుమ్మడిదల మేజర్ న్యూస్:మీడియా రంగంలో రామోజీరావు అందించిన సేవలు మరిచిపోలేనివని గుమ్మడిదల మండల జర్నలిస్టు నాయకులు కొనియాడారు. మంగళవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రామోజీరావు పత్రిక రంగంతో పాటు వ్యాపార రంగంలో విశిష్ట పేరు ప్రఖ్యాతులు పొందిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన మృతి పత్రిక రంగానికి తీరని లోటు అన్నారు.ఆయన చేసిన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలల్లో నాణ్యమైన విద్య



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలల్లో నాణ్యమైన విద్య అందుతుందని కొండాపూర్ గ్రామ ఎంపిటిసి ఇస్లావత్ నముక్ అన్నారు. మంగళవారం దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. పాఠశాలలో విద్యార్థులు బాగా చదివి గ్రామానికి ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సు సర్వీస్ ప్రారంభించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం మండలం నర్సాపూర్ నుండి పటాన్చెరు వరకు గ్రామ ప్రజలకు అందుబాటులోకి నూతన బస్సును తీసుకు రావడం జరిగింది. గత కొన్ని రోజులుగా ఈ రూట్లో ఎలాంటి బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రత్యేక చర్వతీసుకుని నర్సాపూర్ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.నూతన బస్సు రావడంతో మంగంపేట జిన్నారం ఉట్ల సోలాక్ పల్లి రాళ్లకత్వ శివనగర్ గ్రామ ప్రజలు సంతోష వ్యక్తం చేసి ఎంపీపీ రవీందర్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గంగ రమేష్ ,జిన్నారం మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యానగండ్ల నరేందర్, ఊట్ల మాజీ ఉపసర్పంచ్ జింకల రవి, మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్,పల్నాటి భాస్కర్,యాదగిరి, వినోద్ బాల్ రెడ్డి, అశోక్ యాదవ్, ప్రవీణ్, నర్సింగరావు జింకల మధు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ పై అవగాహన



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 20న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఏఎన్ఎం ఆశ వర్కర్లు వైద్య సిబ్బందికి ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుధీర్ రాజ్ మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20న నిర్వహించే నూలి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాలు వయసుగల బాలబాలికల అందరికీ ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో పాఠశాలలు కళాశాలలు మరియు అంగన్వాడి కేంద్రాల లో చదువుకున్నటువంటి పిల్లలకు ఈ నులిపురుగుల నివారణ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నూలి పురుగుల నివారించేందుకు జూన్ 20న ప్రతి ఒక్కరు మాత్రం వేసుకోవాలన్నారు. 20 తారీకున ఎవరైనా వేసుకొని వారు మిగిలి ఉంటే 27వ తేదీ వరకు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్ల వద్ద మాత్రలు అందుబాటులో ఉంటాయని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ స్టువర్ట్ సన్, హెచ్ ఈ ఓ భువనేశ్వర్ రెడ్డి, వైద్య సిబ్బంది ఏఎన్ఎం లు ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో మండల సాధారణ సర్వసభ్య సమావేశం

## సాదా సీదగా ఎంపీపీ సమావేశం




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మండల సాధారణ సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు, ఎంపీపీ గడ్డి సప్న వెంకటేష్ యాదవ్, ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని నివేదికలు చదివి వినిపించారు ఎలాంటి తీర్మానం లేకుండానే సమావేశాన్ని ముగించారు, వైస్ ఎంపీపీ శరణ్య భాస్కర్ రెడ్డి ,ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు స్పెషల్ ఆఫీసర్లు శ్రీకాంత్, ఇరిగేషన్ శాఖ డి ఈ శ్రీకాంత్, పౌరసరపర శాఖ ఆర్ ఐ నాగరాజు, మిషన్ భగీరథ ఏఈ ఐకెపి రుక్మిణి వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ నివేదికలో చదివి వినిపించారు.

# జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ

## జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు
## హర్షం వ్యక్తం చేసిన సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్




జిన్నారం మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50% శాతం రాయితీ ఇవ్వాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుకు సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. 2024?25 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్ స్కూళ్లల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల యజమాన్యాలకు సూచించారు. డీఈఓ ఆదేశాలు జారీ చేయడం పట్ల సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎస్.డబ్ల్యుజెఎ) అధ్యక్షులు ఎం.సాయినాథ్,

ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉప అధ్యక్షులు ఎర్ర వీరేందర్ గౌడ్, సలహాదారులు సునీల్, వసంత్ కుమార్, ట్రెజరర్ నాగభూషణం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులో విద్యాధికారి ఇచ్చిన సర్కులర్ తో పాటు మీ యొక్క అక్రిడేషన్ కార్డు జతపరిచి మీ యొక్క పిల్లల చదువుతున్న స్కూల్లో సమర్పించ వలసిందిగా సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

సూర్య

బుధవారం 19
జూన్ 2024

# 4వ తరగతి లో ప్రవేశాల కొరకు మండల స్థాయి మరియు జిల్లా స్థాయి ఎంపిక.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు హకీంపేట్, అదిలాబాద్ మరియు కరీంనగర్ జిల్లాలో గల స్పోర్ట్స్ స్కూళ్లలో 4వ తరగతి లో ప్రవేశాల కొరకు మండల స్థాయి మరియు జిల్లా స్థాయి ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అదిలాబాద్ కరీంనగర్ జిల్లాల్లో గల క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాల కొరకు మండల స్థాయి జిల్లా స్థాయి ఎంపికల వివరాలను జిల్లా కలెక్టర్ వివరిస్తూమండల స్థాయి ఎంపికలు 21 జూన్ 2024 నుండి 25 జూన్ 2024 మధ్యలో ఏదో ఒక్క తేదీలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పి.డీలు, పి.ఇ.టి.లు, నిర్వహిస్తారని మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు తేదీ: 28/06/2024 మరియు 29/06/2024 రోజులలో ఉదయం 08.00 గంటల నుండి ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియం, మెదక్ నందు జిల్లా స్థాయిలో ఎంపికలు నిర్వహించబడతాయన్నారు.జిల్లా స్థాయిలో ఎంపికైన బాలబాలికలకు హకీంపేట్ క్రీడా పాఠశాలలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికలలో పాల్గొంటారని చెప్పారు ఇందుకు కావలసిన అర్హతల గురించి వివరిస్తూ . 4వ తరగతిలో ప్రవేశం కొరకు విద్యార్థిని విద్యార్థులు తేదీ: 01.09.2015 నుండి 31.08.2016 తేదీల మధ్య జన్మించి ఉండవలెను మరియు 3వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు.ధృవీకరణ పత్రాలు:- ఆధార్ , ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుండి బోనోఫైడు సర్టిఫికేట్ తో రావలెనని, బర్త్ సర్టిఫికేట్ (గ్రామ పంచాయతీ/ మున్సిపాలిటీ/ రెవెన్యూ అధికారుల ద్వారా జారీ చేయబడింది జతపరచాలని, 3వ తరగతి యొక్క ప్రోగ్రెస్ రిపోర్ట్ లు, కుల ధృవీకరణ పత్రము, లేటెస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు-5, మండల మరియు జిల్లా స్థాయిలో ఎంపిక కొరకు నిర్వహించబడే పరీక్షలు:-. ఎత్తు, బరువు, 30 మీటర్స్ ఫ్లైయింగ్ స్టార్ట్ , స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్స్ రన్, 6లీ10 మీ షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రో, స్టాండింగ్ వకల్, వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ - మెడికల్ టెస్ట్ అవసరం ఉంటాయన్నారు.జిల్లా స్థాయిలో జరిగే ఈ పోటీలలో 4వ తరగతి కొరకు 20 మంది బాలురు మరియు 20 మంది బాలికలను మొత్తం 40 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసి జులై 8వ మరియు 9వ తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికలకు పంపించడం జరుగుతుందని చెప్పారు. కావున జిల్లాలో గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు మరియు తెలిపారు.మరియు ఇతర వివరాల గురించి సంప్రదించవలసిన మొబైల్ నం. 93473 44440, 8483584388 సంప్రదించాలన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం ర్యలమడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల వెంకన్న భార్య కి ఇటీవల రోడ్ ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని మంగళవారం వారి స్వగ్రాహానికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట మండల జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో సుమారు 30 మంది యువకులు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

## నత్తి మల్లేష్ ముదిరాజ్ భాష బోయిన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది



తూప్రాన్ మేజర్ న్యూస : మనోరహాబాద్ మండలంలోని మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి భాషాబోయిన చంద్ర శేఖర్ ఆధ్యర్యంలో, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో బీజేపీ లో సుమారు 30 మంది యువకులు,వివిధ పార్టీల కార్యకర్తలు, గ్రామస్తులు బీజేపీ లో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుచారం మాజీసర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ చారి, జిల్లా నాయకులు ఎల్.ప్రభాకర్ గౌడ్, కుమ్మరి, నాగరాజ్, కె.కృష్ణ. కొత్తూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.. బిజెపిలో చేరిన యువకులు మన్నే నర్సింగ్ రావు, నాగరాజు, ఆంజనేయులు, వెంకట్, బాబు, నరేష్, వెంకటేష్ ,సందీప్ గౌడ్, మన్నే రమేష్, మన్నె మల్లేశం, నాగరాజు గొల్ల ,బాబు గొల్ల, భాస్కర్, నత్తి అశోక్, నత్తి మల్లేష్, చింతల సాయిబాబా, తదితరులు బిజెపిలో చేరారు.

# వ్యవసాయ సహకార సంఘాన్ని తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి మల్లేశం



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మంగళ వారం రోజున మండల వ్యవసాయ అధికారి మల్లేశం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ప్రధానంగా వరి మొక్కజొన్న పత్తి పంటలను సాగు చేస్తున్నారని వీటికి సంబంధించినటువంటి విత్తనాలను విత్తన విక్రయ కేంద్రాలలో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. రైతులు తప్పకుండా ముందస్తుగా విత్తనాలు వేయకుండా పూర్తిస్థాయిలో వర్షాలు పడిన తర్వాత అదును పదును చూసుకొని విత్తుకోగలరని సూచించారు. వివిధ పంటలకు సరిపడు ఎరువులను కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఎరువుల కోసం రైతులెవరు ఆందోళన చెందకుండా అవసరమైనప్పుడు మాత్రమే కొనుగోలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్ సొసైటీ సీఈవో రాజు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ మాసాన్ పల్లి గ్రామానికి చెందిన సమేల్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించినదున వారి భార్య పోచమ్మ కి మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ప్రవేశ పెట్టిన పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల చెక్కును మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాటి పథకం ఏ రాజకీయ పార్టీలో లేదు అన్నారు మన పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పార్టీలోని ఏ కార్యకర్త అయిన ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు ఈ పథకం ద్వారా మన నియోజకవర్గంలో అనేకమంది కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల జెడ్పిటిసి నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరావు మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ నాయకులు సాయి గోండా కృష్ణ గౌడ్ జైపాల్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని బూర్గుపల్లి, రామోజీపల్లి 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల్లో నిర్వహణ మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ శ్రీకాంత్ తెలిపారు. ఈ ఫీడర్ల పరిధిలోని కొత్తపేట, వీరోజిపల్లి, సంగారెడ్డి, జూకల్, మూసాపేట, దారంపల్లి, శివాయపల్లి, మాద్చుట్పల్లి గ్రామాలతో పాటు పరిసర తండాలకు బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంజిరెడ్డి జన్మదిన వేడుకలు

## బొల్లారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసినా కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు అంజిరెడ్డి జన్మదిన వేడుకలు బొల్లారం మున్సిపల్ బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అంజిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బొల్లారంలోని మున్సిపల్ 62 మంది పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర నాయకులు అంజిరెడ్డి వంద సంవత్సరాలు చల్లగా ఉండాలని ,మరెన్నో అత్యున్నతమైన పదవులు చేపట్టాలని మనసారా కోరుకుంటున్నానని, అలాగే ఎండనక,వాననక, అహర్నిశలు శ్రమించి కష్టపడుతున్న బొల్లారం మున్సిపల్ నా పారిశుద్ధ్య అక్క, చెల్లెమ్మ లకు, అన్న లకు అంజిరెడ్డి జన్మదిన సందర్భంగా వారికి చిరులు కానుక గా పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టి. రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారి, అఖిల్, మోహిత్ బిజెపి పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బడిబాట కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతున్న గౌరవ అట్టి ం.సతీష్ కుమార్ గారు మరియు శంకరంపేట మండల నోడల్ అధికారి గారు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంకరంపేట(అ) మెదక్ జిల్లా.
పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ :



సూర్య



# విజయపురి కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**● పైప్ లైన్ పనులు పూర్తయినా రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో కాలనీ వాసుల ఇక్కట్లు**

**● అధికారుల తీరుపై కార్పోరేటర్ ఆగ్రహం**



వనస్థలిపురం,మేజర్న్యూస్ః కాలనీలలో పైప్ లైన్ పనులు పూర్తయిన తర్వాత రోడ్ల మరమ్మతులు నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో పైప్ లైన్ పనులు పూర్తి అయినా కూడా ఎక్కడి గుంతలు అక్కడే ఉండడం మూలంగా వర్షాల కారణంగా కాలనీల వాసుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శాతవాహననగర్ కాలనీ, విజయపురి కాలనీ ఫేస్ – 1 సాయిబాబా గుడి వద్ద చాలా రోజుల క్రితం డ్రైనేజీ పైప్ లైన్ వేశారు. అనంతరం రోడ్డు మరమ్మతులు చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి సమస్యను వివరించారు. స్పందించిన కార్పోరేటర్ మంగళవారం సంబంధిత జిహెచ్ఎమ్‌సి ఎస్.ఇ అశోక్‌రెడ్డి, వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, జిహెచ్ఎమ్‌సి ఇ.ఇ రమేష్, డిజియం రాజగోపాల్, ఎ.ఇ నరేందర్‌తేజ, వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెల తో కలిసి అట్టి రోడ్డును పరిశీలించారు. పైప్ లైన్ పనుల మూలంగా ర హదారి ఇబ్బందికరంగా ఉందని కాలనీల వాసులకు ఇబ్బందులు కలుగకుండా వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని కార్పోరేటర్ అధికారులు సూచించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని వీధుల్లో ఎలాంటి చెత్త చెదారాలు పేరుకుపోకుండా ఎప్పటకపుడు పరిశుభ్రం చేసే విధంగా చూడాలని తెలిపారు. కార్పోరేటర్ సూచన మేరకు అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన నగర్ కాలనీ అధ్యక్షులు నందిరాజు లక్ష్మినారాయణ, విజయపురి కాలనీ ఫేష్ ప్రధాన కార్యదర్శి సాయిరాం, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, సాంబశివరావు, బిజెపి నాయకులు పవన్‌రెడ్డి, విజయ్, వాటర్‌వర్క్స్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ. కోదండరామ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన టిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జగదీశ్వర్- ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ. యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ మర్యాద పూర్వకంగా మంగళవారం మెజంజాహీ మార్కెట్‌లోని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రొ. కోదండరామ్‌ను మర్యాద పూర్వకంగాకల్సి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరు, తెలంగాణ రాష్ట్రంలోగల టి.ఎన్.జి.ఓ. ఉద్యోగులు ఏదుర్కొంటున్న పలు సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఆయన వెంటనే స్పందించి, టి.ఎన్.జి.ఓ. ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి,పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తగిన హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. శంకర్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# 2009జూన్18 డా.కేవీ రమణాచారి జీవితంలో ఓ మలుపు...!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 2007ఏప్రిల్22న డా.కేవీరమణాచారి తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.దివ్యదర్శనం, దళిత గోవిందం, భగగోవిందం కార్యక్రమాలు,అఖండ హరినామసం కీర్తనం,వేదవిద్యాలయం ఏర్పాటు, చతుర్యుగ బంధ భక్తి చైతన్యయాత్ర, కళ్యాణమస్తుకార్యక్రమం,అలిపిరి అభివృద్ధి దివ్యభారతి ప్రాజెక్టు, శ్రీవెంకటేశ్వర భక్తి చానల్,టీటీడీ అమృతోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగులో అదే స మయంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సుధాజనర్ధాన్ మహాదాత టీటీడికి రూ.3కోట్ల విరాళం అందజేసింది డా.కేవీ పదవిలో ఉన్నప్పుడే. స్వర్ణతిరుమల ప్రాజెక్టు, 2009 జూన్18న అనగా 2సంవతస్సరాల 2నెలల కాలం టీటీడీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీగా బదిలీ అయి 2011డిసెంబర్22 ఎండోమెంట్స్‌శాఖ నుండి వలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. అనంతరం ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభలు (2012 డిసెంబర్)సలహాదారునిగా వ్యవహరించారు. 2013ఏప్రిల్21న టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణవచ్చాక ప్రభుత్వ సలహాదారు నిగా బాధ్యతలు నిర్వహించారు. నిరంతరం ప్రజాసేవలో, సాంస్కృతిక సేవలో ఉన్నారు డా.కేవీ.ఆనందనిలయం వృద్ధాశ్రమం(2010 ఆగస్టు) నిర్మించారు. ఈ ప్రాంగణంలో బాలికలకు ఉచిత విద్య పాఠశాల, శ్రీకళ్యాణవెంకటేశ్వరుని ఆలయం, ఆనంద బాలస దనం అనాథ బాలల వసతి గృహం ,15ఎకరాల్లో మామిడి తోట , వృద్ధాశ్ర మం,, మొత్తం 100ఎక రాల్లో ఆనందనిలయం సమాజసవేకు ప్రతీకగా నడుస్తుంది.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



కాప్రా, మేజర్ న్యూస్.. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు అన్నారు.మంగళవారం గాంధీభవన్ లో యం.ఎల్.సి.మహేష్ కుమార్ గౌడ్ ను కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం వెంటనే ఇవ్వాలనికోరారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్రప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,రాష్ట్ర కన్వీనర్ కొండా స్వామి,జిహెచ్ఎంసి కన్వీనర్ దయానంద, రాంబాబు ముదిరాజ్, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్ కుమార్ రావు,దసరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అక్షర యోధుడు రామోజీరావు

## ప్రొఫెసర్ కోయి కోటేశ్వర్‌రావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅచంచలమైన దీక్ష , పట్టుదలతో నిరంతర కృషితో అత్యున్నత స్థానానికి చేరుకున్న రామోజీరావు జీవితం ఎంతో స్ఫూర్తి దాయకమైనదని ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కోయి కోటేశ్వర్‌రావు అన్నారు. మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, సొసైటీ సభ్యులు రామోజీరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోయి కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ పత్రిక, సినిమా, పారిశ్రామిక రంగాల్లో రామోజీరావు గణనీయమైన మార్పులు తీసుకు వచ్చారన్నారు. ముఖ్యంగా ప్రచురణ ప్రసార మాధ్యమాల్లో ఆయన విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలుగు బాషా పరిరక్షణకు రామోజీరావు ఎనలేని కృషి చేశారన్నారు. సారా వ్యతిరేక ఉద్యమ ఆశయాలను తదనుగుణమైన సందేశాన్ని పత్రిక ద్వారా విశేషంగా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం కలిగించారని కోటేశ్వర్రావు వివరించారు. రామోజీరావు ఒక అక్షర యోదుడని ఆయన లేని లోటు తీర్చలేదనిదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ నిమ్స్ డాక్టర్ వై.యాదయ్య, మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, పూర్వ మదర్ డైరీ జనరల్ మేనేజర్ అజయ్ కుమార్, జయంత్, హర్ష, సువర్ణ, సురేష్, గౌతమ్, చైతన్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ గణేష్ నగర్ లో విద్యుత్ తీగలు కిందకి వేలాడడంతో కాలనీ ప్రెసిడెంట్ శ్రీను కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ కు ఫిర్యాదు చేయడంతో వెంటనే ఏఈ పృథ్వీ తో సమావేశం నిర్వహించి రేపటి లోగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. సమస్యపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ కు కాలనీ వాసులు, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి ,శ్రీకాంత్ యాదవ్,రాజు గౌడ్,క్రాంతి,పుష్పలత,తదితరులు పాల్గొన్నారు.

## బౌరంపేట్‌లోని శిఖర స్కూల్‌లో ఘనంగా విద్యార్థిహెూమం

**విద్యా విజయానికి, నైతిక ఎదుగుదలకు ఉద్దేశించబడిందే విద్యార్థి హెూమం : ప్రిన్సిపల్ హేమలత**



దుండిగల్ మేజర్ న్యూస్ : విద్యా విజయానికి, నైతిక ఎదుగుదలకు దైవ ఆశీర్వాదాలను కోరడానికి ఉద్దేశించబడిందే విద్యార్థిహోమం అని శిఖర స్కూల్ ప్రిన్సిపల్ హేమలత పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, దుండిగల్ మున్సిపాలిటీ పరిదిలోని బౌరంపేట్ లో గల శిఖర స్కూల్ లో విద్యార్థిహోమాన్ని స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ విద్యార్థిహోమంలో భక్తిశ్రద్దలతో స్కూల్ పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్కూల్ లో నిర్వహించిన విద్యార్థిహోమంలో ప్రిన్సిపల్ హేమలత, విద్యార్థులతో మంత్రోచ్చారణను శాస్త్రీయంగా పలికించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హేమలత మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కుడా తమ స్కూల్ లో విద్యార్థిహోమాన్ని ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ హోమం ద్వారా విద్యార్థులకు చదువులో మంచి సత్ఫలితాలు కులుగుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# విలాసాల కోసం సెల్ ఫోన్ చోరీలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జల్సాలు, విలాసవంతమైన జీవితం కోసం అలవాటు పడిన ఇద్దరు మిత్రులు వరుస దొంగతనాలు చేస్తూ పోలీసులకు పట్టుబడిన ఘటన సుల్తాన్ బజార్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ మేరకు మంగళవారం పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సుల్తాన్ బజార్ డివిజన్ ఏసీపీ శంకర్, ఇన్ స్పెక్టర్ శ్రీనివాసచారి, డీఎస్ ఐ నరేష్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. యాకత్ పుర ప్రాంతానికి చెందిన ఇబ్రహీం షేక్ రసూల్ ఖాన్, అబ్దుల్ అర్వాజ్ లు చిన్ననాటి స్నేహితులు. జల్సాలకు అలవాటు పడిన వీరు సులువుగా డబ్బును సంపాదించాలనే క్రమంలో మొబైల్ ఫోన్ లను దొంగతనం చేస్తూ వాటి ద్వారా వచ్చిన సొమ్ముతో జల్సా జీవనం గడుపుతున్నారు. ఈ క్రమంలో ఈనెల 15వ తేదీన వీరు చాదర్ఘట్ లోని రోజ్ బేకరీ ప్రాంతంలో ఓ క్యాబ్ డ్రైవర్ వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ను, వాలెట్ను స్నాచింగ్ చేసి అక్కడి నుంచి పరారయ్యారు .అదేరోజు కోఠిలోని లక్ష్మి విలాస్ బ్యాంక్ ఫుట్పాత్ పక్కన ఓలా క్యాబ్ డ్రైవర్ ఫోన్ మాట్లాడుతుండగా ,ఇబ్రహీం షేక్ రసూల్ ఖాన్ డ్రైవర్ చేతిలోని ఫోను లాక్కొని పరారయ్యాడు, దీంతో అదే రోజు క్యాప్ డ్రైవర్ మీర్జాపురి సన్నత్ సైమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన క్రైమ్ సిబ్బంది ... సి సి టీవీ ఫుటేజీలను వివిధ కోణాలలో పరిశీలించారు. ఈ తరుణంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ,మొబైల్ స్నాచింగ్ పాల్పడిన ఇబ్రహీం షేక్ రసూల్ ఖాన్, అబ్దుల్ అర్వాజుల్ ను మంగళవారం ఉదయం గుజరాత్ గల్లీలో చోరీ చేసిన మొబైల్ ను విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా క్రైమ్ పోలీసులు వారిని పట్టుకున్నారు. అనంతరం వారిని తమదైన శైలిలో విచారించగా .. కోఠి పరిధిలో జరిగిన చోరేనే కాకుండా ,చాదర్ ఘాట్ లో జరిగిన మొబైల్ చోరీలను గుర్తించారు. ఇద్దరి నిందితుల వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లను, ఒక వ్యాలెట్, ఒక టీవీఎస్ రైడర్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు పాత నేరస్తులు, గతంలో వీరిపై అబిడ్స్, ఫలక్ నామ, రైన్ బజార్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదయినట్లు గుర్తించారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

## రిచ్ సహకారంతో మహిళల కోసం స్టెమ్ స్కాలర్‌షిప్, మెంటర్‌షిప్ ప్రోగ్రామ్ ప్రకటించిన సింజీన్

హైదరాబాద్: మేజర్ న్యూస్; ప్రముఖ ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్, డెవలప్మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ కంపెనీ అయిన సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) లో మహిళల కోసం రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) సహకారంతో స్కాలర్షిప్, మెంటరింగ్ మరియు ఇండస్ట్రీ ఓరియంటేషన్ యొక్క రెండవ కోహోర్ట్ను ప్రకటించింది. ఈ కార్యక్రమం దేశంలోని వివిధ ప్రాంతాలలోని టైర్ 2,3 సంస్థలలో స్టెమ్ సబ్జెక్టులను అభ్యసించే మహిళలకు పరిశోధనా సంస్థలు, కంపెనీలలో పరిశ్రమ అనుభవాన్ని పొందేందుకు , మార్గదర్శక మద్దతును పొందేందుకు వారికి స్కాలర్షిప్లను అందిస్తుంది.మొత్తం 549 అప్లికేషన్లలో, 216 ప్రొఫైల్లు అకడమిక్ మెరిట్, సామాజిక-ఆర్థిక నేపథ్యం ,స్టెమ్ విభాగాల ఆధారంగా షార్ట్లిస్ట్ చేయబడ్డాయి. వారి విజయాలు, పరిశోధనా అభిరుచులను అంచనా వేయడానికి 151 మంది విద్యార్థులకు ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి, డాక్టర్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సెక్రటరీ, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషనల్ సొసైటీ కె. సీతా లక్ష్మి, సైంటిస్ట్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్, భారత ప్రభుత్వం డాక్టర్ విశాల్ చౌదరి; వైస్ ప్రెసిడెంట్, బయోఫార్మాస్యూటికల్ డెవలప్మెంట్, సింజీన్ ఇంటర్నేషనల్ డాక్టర్ శ్రీదేవి కంభంపాటి, మిషన్ డైరెక్టర్, బయోకాన్ ఫౌండేషన్ డాక్టర్ అనుపమ శెట్టి విచ్చేసారు. సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ నుండి బయోఫార్మాస్యూటికల్ డెవలప్మెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీదేవి కంభంపాటి మాట్లాడుతూ ప్రోగ్రామ్ మొదటి బ్యాచ్ ఎందం ఫలితాలతో సంతోషిస్తున్నామని, స్టెమ్ సబ్జెక్టులో మహిళలను ప్రోత్సహించడం కేవలం లింగ సమానత్వాన్ని సాధించడమే కాదు-ఇది ఆవిష్కరణను తెరవడం, విభిన్న దృక్కోణాలు సృజనాత్మకత తీసుకువస్తాయని అన్నారు. ఉమెన్ ఇన్ స్టెమ్ ప్రోగ్రాం యొక్క మొదటి కోహోర్ట్ నుండి అక్షితా కులశ్రేష్ఠ మాట్లాడుతూ నా అకడమిక్ , కెరీర్ ఎదుగుదలకు మూలస్తంభంగా సింజీన్ ఇంటర్నేషనల్ నుండి నరసింహా రెడ్డి దొండేటి మరియు సునీల్శేఖర్ యాపర నుండి వచ్చిన మెంటర్షిప్ సపోర్ట్ నిలిచింది. రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) యొక్క సీఈఓ శ్రీమతి ర్మీ పింపాలే మాట్లాడుతూ సింజెన్తో కలిసి మేము సాధించిన ప్రభావాన్ని వెల్లడించడానికి నేను సంతోషిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమాన్ని రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్, బయోకాన్ ఫౌండేషన్ మరియు సింజీన్ సైంటిఫిక్ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించాయి.

## ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఒక్కో షేరుకు ధర ను 48.30 నిర్ణయం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎల్ఈడీ వీడియో డిస్ప్లేల డిజైన్, డెవలప్మెంట్ మరియు తయారీలో గ్లోబల్ లీడర్ అయిన ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, జూన్ 12, 2024 నాటి ప్రిలిమినరీ ప్లేస్మెంట్ డాక్యుమెంట్ను తమ బోర్డు ఆమోదించిందని మరియు దరఖాస్తు ఫారమ్ను ఆమోదించిందని ప్రకటించింది. ఇష్యూ జూన్ 12, 2024న ఇష్యూ ప్రారంభానికి అధికారం ఇచ్చింది. ఇంకా, ఇష్యూ యొక్క ఫ్లోర్ ధరను కంపెనీ ఆమోదించింది, రూ. 48.30/- సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్లోని రెగ్యులేషన్ 176 ప్రకారం నిర్దేశించిన ధర సూత్రం ఆధారంగా ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.ఫిరోజ్పూర్ డివిజన్లోని ప్రధాన మరియు ముఖ్యమైన స్టేషన్లలో కోచ్ గైడెన్స్ డిస్ప్లే బోర్డుల ఏర్పాటు కోసం ఉత్తర రైల్వే జోన్లోని ఫిరోజ్పూర్ డివిజన్ నుండి అంగీకార పత్రాన్ని అందుకున్నట్లు ఇటీవల కంపెనీ ప్రకటించింది. పేర్కొన్న వర్క్ ఆర్డర్ యొక్క మొత్తం విలువ రూ. 3,04,95,149.54/-. ఇంకా, హాపా స్టేషన్లో మరియు సిస్టమ్ పనిని పూర్తి చేసినందుకు కంపెనీ పశ్చిమ రైల్వే జోన్లోని రాజ్కోట్ డివిజన్ నుండి లెటర్ ఆఫ్ కంప్లీషన్/ఇన్స్టాలేషన్ సర్టిఫికేట్ను అందుకుంది. ఇంతకుముందు, కంపెనీ ఒక అనుబంధ సంస్థను కలిగి ఉందని ప్రకటించింది, ఎలక్ట్రానిక్స్ ట్రేడింగ్, దుబాయ్, యూ. ఏ.ఈ లో ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ.

# 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' సంబురాలు..

## ఆమని ఫౌండేషన్ ఆమనికి స్వర్ణకంకణం బహుకరణ!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్నటరాజ్ అకాడమీ (గిరి),మనం ఫౌండేషన్(ఆర్ఎస్కుమార్)ల ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో రోజంతా సాంస్కృతిక సంబురాలు జరిగాయి. 10సంవత్సరాల ప్రజాపండుగ 'నా తెలంగాణ కోటి రతనాల వీణ'శీర్షికన బాలల నృత్యాల వేడుక సందడి చేసింది. 12మంది నృత్యగురువులను సత్కరించారు. వారి శిష్యబృందం చేసిన నృత్యాలు మనోహరంగా సాగాయి.ఆమని ఫౌండేషన్ ఎన్జీవో చైర్పర్సన్ 'డా.ఆమని ములుగు'కు స్వర్ణకంకణం బహుకరించి గజమాలతో సత్కరించారు.2018లో ఎన్జీవోను ప్రారంభించి బాలల్లో స్కిల్ డెవలప్మెంట్,మహిళాసాధికారత, పారిశ్రామిక వేత్తలుగా మహిళల ప్రగతికి తోడ్పాటునివ్వడం, మాతశిశుసంక్షేమానికి కృషిచేయడంలో చేస్తున్న సేవలకుగాను ఆమని ఈ అరుదైన సన్మానాన్ని పొందారు. అనురాధ వికారాబాద్, టి.కళ్యాణిరావు,



ఎ.మోహిద్దీన్ ఖాన్, వై.గీతాశ్రీ, విజయలక్ష్మి, దుర్గాభవాని, హసీనా, డీ.చిన్నారావు, సౌజన్య, సౌమ్య, శివజ్యోతి,ఎం .మౌనికారెడ్డి- నృత్యగురువులను ,శిష్యులను బాల హనుమ అవార్డును ప్రదానం చేసి సత్కరించారు.దైవజ్ఞశర్మ,కుసుమ భోగరాజు, పలువురు దాతలు ఈ కార్యక్రమంలో పాల్గొని బాలలను, గురువులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ స్వరూపరాణికి అభినందన



వెంగళరావునగర్, మేజర్న్యూస్: డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆయుర్వేద చికిత్సాలయంలో లే సెక్రటరీగా విధులు నిర్వహించిన బి.స్వరూపరాణి ఇటీవలే తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ డిప్యూటీ డైరెక్టర్గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన తర్వాత మొదటి సారిగా ఆమె వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వే ఆసుపత్రిని విధి నిర్వహణలో భాగంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ బి.స్వరూపరాణికి మాజీ కార్పొరేటర్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్, పార్టీ నాయకులు శ్రీను తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అభినందన



శ్రీప్రకాశ్ సినర్జీ పాఠశాల (పెద్దాపురం)విద్యార్థిని అమృతవల్లిది అసమాన్య ప్రతిభ అని మలేషియా యూనిటీ డిప్యూటి మినిస్టర్ సరస్వతి కందసామి అభినందించారు.మన సంస్కృతి నిర్వహించిన పరీక్షల్లో వరుసగా ఆరోసారి ప్రతిభ చూపినందుకు ఈ అరుదైన పురస్కారాన్ని ఆమృతవల్లి అందుకుంది. యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్,కల్చరల్ ఆర్గనైజేషన్ తో కలసి మన సంస్కృతి సంస్థ ఈ పోటీలను నిర్వహించింది- **ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్**



ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ అధికారం లోకి రావడానికి శక్తివంచన లేకుండా పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహన్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్ తదితరులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/జుబ్లీహిల్స్**



నిత్యావసర సరుకులు పంపిణీ: ఓ స్వచ్ఛంధ సంస్థ వికలాంగ కుటుంబాలు 30మందికి నిత్యావసరసరుకులను ప్రదానం చేసింది. ఈ కార్యక్రమం మాసబ్ట్యాంక్ డా.కేవీ కార్యాలయంలో జరిగింది. మానవసేవే మాధవ సేవ అని నిర్వాహకులను డా.కేవీరమణాచారి ప్రశంసించారు. **-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్**

# ప్రభుత్వంతో మాట్లాడి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం..!

యూనియన్ కు సంపూర్ణ అండదండలు అందిస్తా..!
టీ.వై.జె.ఎఫ్ ఛాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు, టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ జితేందర్ రావు.




సదాశివపేట సూర్య మేజర్ఈ న్యూస్ :ఈ పోటీ ప్రపంచంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తామేంచుకున్న రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేస్తే విజయం తథ్యం అని టీ.వై.జె.ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ శ్రీ పి.వి ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం హైదరాబాదులో జరిగిన టి.వై.జె.ఎఫ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పలుకుబడి మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.అంతే కాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు అవకాశం ఉన్న దగ్గర డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకు కృషి చేస్తానని అన్నారు. యూనియన్ కార్యకలాపాలలో తన అండదండలు ఎప్పుడూ ఉంటాయని, యూనియన్ అభివృద్ధిలో తన సేవలు ఎల్లప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన జర్నలిస్టులకు తమ యూనియన్ ఆహ్వానం పలుకుతుందని ఉత్సాహం ఉన్నవారు తమ యూనియన్ లో చేరవచ్చు అని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అంతే కాకుండా టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావుని ఆయన అభినందించారు. అహర్నిశలు,24 గంటలు యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై ఆలోచించే జితేందర్ రావు ఆలోచనలను ఆయన వివరించారు. రాష్ట్ర నాయకత్వానికి,జిల్లాల నాయకత్వాలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా యూనియన్ లో చేరిన జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు,డాక్టర్ తనుగుల జితేందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ యూనియన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ముందు ఉంటామనీ టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు,డాక్టర్ తనుగుల జితేందర్ రావు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ముందు వరసలో ఉంటుందని అన్నారు. అక్రిడేషన్, నాన్అక్రిడేషన్ అన్న తేడాలతో నూతనంగా జర్నలిజం లోకి వస్తున్న జ ం ్ల లి ్స ్ట ల స్ ు నిరుత్సాహపరుస్తున్నారని ఆయన నిరసన వ్యక్తం చేశారు. తమ యూనియన్ లో అలాంటి తేడాలు ఉండవని ఆయన అన్నారు. అర్హత కలిగిన మహిళా జర్నలిస్టులు జర్నలిజంలోకి రావడం ఎంతో శుభప్రదం అని ఆయన ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. పురుషులతో పోటీపడి మహిళా జర్నలిస్టులు సమస్యలను వెలుగులోకి తేవడంలో తాము సైతం ముందుకు రావడం అభినందనీయమన్నారు. అర్హత కలిగిన అక్రిడేషన్, నాన్అక్రిడేషన్ జర్నలిస్టులకు సమ న్యాయం తమ యూనియన్ లో ఉంటుందని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసుకొని తమ యూనియన్ జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన రాయితీలు, ఉపయోగాలను కచ్చితంగా అందేలా కృషి చేస్తామని అన్నారు. టీ.వై.జె.ఎఫ్ యూనియన్ లో ఇప్పటివరకు ఉన్న జిల్లాల బాడీ నాయకత్వం సమన్వయంతో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ప్రతి జిల్లాల అధ్యక్షులను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నూతనంగా టీ.వై.జె.ఎఫ్ యూనియన్ లో చేరిన జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లాల నాయకులు,మహిళా జర్నలిస్టు సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# సేవలు గుర్తించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు..!

టీ.వై.జె.ఎఫ్ బలోపేతానికి పాటుపడతా..!
టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎల్,మమత.



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర నాయకత్వం తన సేవలను గుర్తించి రెండోసారి రాష్ట్ర కోశాధికారిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, సహకరించిన అన్ని జిల్లాల నాయకత్వాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రెండోసారి టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా నియమితులైన ఎల్,మమత మంగళవారం మాట్లాడుతూ. సోమవారం హైదరాబాదులో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర చాంబార్ కమిటీ చైర్మన్ శ్రీ పీ.వి,ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా..! టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎల్. మమత ను రెండవసారి టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ ముఖ్యఅతిథి యూనియన్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు గారికి టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు గారికి, రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్ గారికి అన్ని జిల్లాల టీ.వై.జె.ఎఫ్ నాయకత్వాలకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి టీ.వై.జె.ఎఫ్ యూనియన్ బలోపేతానికి నిష్కల్మషంగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో జర్నలిస్ట్ యూనియన్ల ఉన్నా టీ.వై.జే.ఎఫ్ యూనియన్ రాష్ట్ర నాయకత్వ ప్రణాళికలు యూనియన్ బలోపేతంలో ఎంతో చురుకుగా ఉన్నాయనీ అన్నారు. టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర,జిల్లాల నాయకత్వాలే కాకుండా యూనియన్ లోని ప్రతి సభ్యుడు టి.వై.జె.ఎఫ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. టీ వై జె ఎఫ్ యూనియన్ రాష్ట్ర,జిల్లా నాయకత్వాలు యూనియన్ లోని అన్ని జిల్లాల సభ్యులందరి సలహాలు, సూచనల ప్రకారం వ్యవహరిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. టీ.వై.జె.ఎఫ్ యూనియన్ రాష్ట్ర కోశాధికారిగా రెండవసారి పదవి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పీ.వీ ప్రభాకర్ రావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని తెలిపారు..!!

# తెలంగాణ ఐ.ఏ.ఎస్ స్టడీ సర్కల్ నందు ఉచిత శిక్షణ

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే ఎస్సీ ఎస్టీ బీసీ అబ్యర్థులకు హైదరాబాద్ బంజారాహిల్స్ లో గల తెలంగాణ ఐ.ఏ.ఎస్ స్టడీ సర్కల్ నందు ఉచిత శిక్షణ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అదికారి, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కోసం ప్రిలిమ్స్ ?:17.06.2024 2 10.07.2024 వరకు ఆన్ లైన్ వెబ్ సైట్ http://tsstudycircle.co.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.తేదీ:21.07.2024 రోజున నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా అబ్యర్థులను ఎంపిక చేసి తెలంగాణ స్టడీ సర్కల్ లో 10 నెలల పాటు ఉచిత రెసిడెన్సియల్ కోచింగ్ కల్పించబడుతుందని చెప్పారు

ఇందుకొరకు వార్షికాయాదాయం రూ.3,00,000/- లక్షల లోపు కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ క్యాటగిరికి చెందిన జనరల్ డిగ్రీ, ప్రొఫెషనల్ డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులు. అని అన్నారు.మరిన్ని వివరాలలకు సంప్రదించవలసిన ఫోన్ నం. 9849526767, మరియు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం, మెదక్ నందు ఉదయం 10:30 నుండి 5:00 లోపు సంప్రదించగలరు.

# ఘనంగా డాక్టర్ అంజిరెడ్డి జన్మదిన వేడుకలు



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ సి.అంజిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బీహెచ్ఈఎల్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, సాయి నగర్ కాలనీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సంగారెడ్డి జిల్లా వివిధ ప్రాంతాల నుండి అనేకమంది పదాధికారులు, సీనియర్ నాయకులు అంజిరెడ్డిని శాలువా, పూలదండలతో సన్మానించి కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి, అధికార ప్రతినిధి డా.రాజు, దేశ్ పాండే, నరేందర్ రెడ్డి, శంషాబాద్ రాజు, నరసింహారెడ్డి, బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి, భారతీనగర్ డివిజన్ అధ్యక్షులు నందారెడ్డి, వెంకటేష్, మల్లేష్, రాములు, రత్నం, నాగేశ్వర్, లక్ష్మణ్, ఎల్లారెడ్డి, కనకరాజు, బసవమ్మ, గీత, నారాయణ, లక్ష్మణ్ గౌడ్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగంగా పరిశ్రమలు ఏర్పాటు

ఉద్యోగాల కల్పన ప్రాధాన్యమైనప్పటికీ, ప్రమాదాలను నివారించాలి



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; అభివృద్ధిలో భాగంగా పరిశ్రమలు ఏర్పాటు ఉద్యోగాల కల్పన ప్రాధాన్యమైనప్పటికీ, ప్రమాదాలను నివారించాలని, కాలుష్యాన్ని అరికట్టాలని సంగారెడ్డి ఆర్ డి ఓ వసంతకుమారి అన్నారు. మంగళవారం ఆర్డీవో సమావేశం మందిరంలో పరిశ్రమలలో ప్రమాదాల నివారణ, కాలుష్యం అరికట్టడంపై పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం అయ్యారు, ఏ సందర్భముగా ఆర్డీవో వసంత కుమారి మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, పరిశ్రమలలో జరిగే ప్రమాదాలపై మాకు డ్రిల్ తో కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతి పరిశ్రమలో పటిష్టమైన యంత్రాంగం ఉండాలన్నారు. ప్రమాదాల నివారణతో పాటు కాలుష్యం బారిన పడకుండా, స్వచ్ఛమైన వాతావరణం ఉండేలా పరిశ్రమలు పనిచేయాలని ఆర్డీవో సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమ లేఔట్ దొరకపోవడంతో నివారణ చర్యలు చేపట్టడంలో ఆలస్యం అవుతుందన్నారు. ప్రతి పరిశ్రమ యాజమాన్యం ఆయా పరిశ్రమలలో ప్రమాదకరమైన రసాయనాలు, బాయిలర్లు, పరిశ్రమ నడిచే విధానం లేఅవుట్ పరిశ్రమ ముందు బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ లక్ష్మి, 24 పరిశ్రమను ప్రతినిధులు పాల్గొన్నారు